# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 07-09-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.**
2. **హైదరాబాదులో హుస్సేన్ సాగర్ వద్ద వినాయక నిమజ్జనోత్సవాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నిన్న పరిశీలించారు.**
3. **రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.**
4. **వచ్చే 3 విడతల్లో రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.**
5. **చంద్రగ్రహణం కారణంగా ఈరోజు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాల నుంచి తిరుమల శ్రీవారి ఆలయాన్ని, విజయవాడలోని ఇంద్రకీలాద్రి ఆలయాన్ని మూసి వేయనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.**

=========================

సచివాలయ ఉద్యోగి నుంచి… కలెక్టర్ వరకూ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎరువుల సరఫరాను పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో శ్రవణ మాధ్యమ సమావేశాన్ని నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఎరువుల అభ్యతను రైతులకు వివరించి, వారు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాను రైతులకు కల్పించాలని సూచించారు. వచ్చే రబీలో వెబ్ ల్యాండ్ – ఇ పంట అనుసంధానంతో, రైతుల ఆధార్… ఆధారంగా ఎరువుల సరఫరా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలన్నారు. రైతు ఎంత పంట వేశారో ఈ-పంటలో పరిశీలించి అందుకు అవసరమైన మేర ఎరువులను పంపిణీ చేసే వ్యవస్థను తీసుకురావాలన్నారు.

-------------------------

హైదరాబాదులో హుస్సేన్ సాగర్ వద్ద వినాయక నిమజ్జనోత్సవాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నిన్న పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.

మరోవైపు వినాయక నిమజ్జనోత్సవం వైభవంగా జరుగుతుందని, చవితి పండుగను పురస్కరించుకుని 2 లక్షలకుపైగా వినాయక విగ్రహాలను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేయడం జరుగుతోందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వినాయక నిమజ్జనోత్సవాల తీరును నిన్న ఏరియల్ సర్వేలో వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ..

..వాయిస్... 35 సెకన్లు

---

ఉద్యోగ కల్పన, వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ–సీడాప్ ఆధ్వర్యంలో వచ్చే 5 ఏళ్లలో విదేశాల్లో 50 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా, ఉండవల్లి నివాసంలో జర్మనీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను మంత్రి నిన్న అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తొలిబ్యాచ్‌లో సీడాప్ ద్వారా మొత్తం 171 మందికి శిక్షణ ఇవ్వగా, ఇప్పటికే వివిధ విభాగాల్లో 40 మంది ఎంపికయ్యారని, 14 మంది త్వరలోనే జర్మనీ వెళ్తున్నారని అన్నారు. మిగిలిన వారికి త్వరలోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొంటూ...

..వాయిస్....35 సెకన్లు

---

వచ్చే 3 విడతల్లో రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా మంగంపల్లిలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలతో కలిసి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతును "రాజు"గా చూడాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. రెండు లక్షల రూపాయలలోపు ఉన్న రైతులకు రుణాలు మాఫీ చేశామన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామన్నారు.

---

చంద్రగ్రహణం కారణంగా ఈ రోజు మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ లోని తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు కార్యనిర్వాహణాధికారి సి. హెచ్. వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుమలలో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ... ఈ రోజు మధ్యాహ్నం 3 గంటల 30 నిముషాల నుంచి రేపు తెల్లవారు జామున 3 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని మూసివేయనున్నట్లు పేర్కొంటూ..

...వాయిస్... 28 సెకన్లు

మరోవైపు విజయవాడలోని శ్రీ దుర్గామలేశ్వరస్వామి దేవస్థానాన్ని ఈ రోజు మధ్యాహ్నం 3 గంటల 30 నిముషాల నుంచి రేపు తెల్లవారు జామున 3 గంటల వరకూ ఆలయాన్ని మూసివేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

---------------------------

జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా కొన్ని వస్తువల శ్లాబ్ లను సరళతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్‌లో వివిధ వర్గాల ప్రజలు హర్షం వక్తం చేస్తున్నారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రజలతోపాటు, చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బాపట్ల జిల్లాకు చెందిన వ్యాపారస్తులు ఎం.వెంకటరమణ నిన్న ఆకాశవాణికి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా వ్యాపారాలు వృద్ధి చెందుతాయని పేర్కొంటూ..

..వాయిస్... 27 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతుందని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 6 దేవాలయాల్లో 4 కోట్ల 35 లక్షల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నిన్న ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకురావాలని సూచించారు.

---------------------------

వాయవ్య బంగాళాఖాతం, దాని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిషా, ఉత్తర కోస్తాంధ్ర తీరప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 నుంచి 5.8 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ఎమ్.వెంకట్రావు తెలియజేస్తూ...

వాయిస్..20 సెకన్లు

మరోవైపు తెలంగాణలో ఈరోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

=====================